




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 227

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 19 జనవరి 2024


## అక్క చెల్లెమ్మలకు ఆస్తి ఇవ్వగలిగాం

● 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ● దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు ● 4.07 లక్షల మందికి వడ్డీ రీయంబర్స్ కింద రూ.46.9 కోట్లు విడుదల ● నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ఇప్పించామని, ఈ దఫాలో 4. 07 లక్షల మందికి వడ్డీ రీయంబర్స్ కింద రూ.46.9 కోట్లు విడుదల చేస్తున్నామని ము-ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మే రకు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈకార్యక్రమం జరుగుతుంది. గతంలో సుమారు ఐదు లక్షలకు పైబడి అక్క చెల్లెమ్మలకు రూ.50 కోట్ల పైబడి ఇచ్చాం. రూ.35వేల రుణాలను పావలా వడ్డీకే ఇస్తున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా జరగని విధం గా 31,19,000 ఇళ్ల స్థలాలు అక్క చెల్లెమ్మలకు ఇచ్చాం. అందులో ఇప్పటికే 22లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఒక్కో ఇంటికి 2.7 లక్షలు ఖర్చు అవుతుంది. మౌలిక సదుపాయాలకు మరో రూ.1 లక్ష ఖర్చు అవుతోంది. ఇళ్ల నిర్మాణంకోసం ఉచితంగా ఇసుక ఇస్తున్నా మని సీఎం పేర్కొన్నారు. సిమెంటు, స్టీల్, మెటల్ ఫ్రేంలు తదితర ఇంటి సామగ్రి మీద కనీసంగా రూ.40వేలు మంచి జరిగేలా చూస్తున్నాం. ఒక్కో ఇంటి స్థలం విలువ జిల్లాను బట్టి, ప్రాంతాన్ని బట్టి రూ.2.5లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ ఉంది. అన్ని కలుపుకుంటే దాదాపు ప్రతి అక్క చెల్లెమ్మకు రూ.5 -20 లక్షల వరకూ ఒక ఆస్తిని అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. ఈ అవకాశం దేవుడు నాకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. కేవలం పావలా వడ్డీకే రూ.35వేల చొప్పున రుణాలు ఇప్పిస్తున్నాం. ఈ మంచి కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో ఇళ్లు లేని పేదింటి అక్కచెల్లెమ్మలకు తోబుట్టువుగా వారి సొంతింటి కలను సీఎం జగన్ సాకారం చేస్తున్నారు. 'నవరత్నాలు%--%పేదలందరికీ ఇళ్లు' పథకం కింద రికార్డు స్థాయి లో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతోపాటు ఇళ్లను మంజూరు చేశారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు రాయితీపై సాుముగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్ధిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీని కూడా రీయింబర్స్‌మెంట్ చేుయునున్నారు. తొలి విడత లబ్ధిదారులకు వడ్డీని రీయింబర్స్‌మెంట్ చేశారు. సీఎంగా వైఎస్ జగన్ బాధ్యుతలు స్వీకరించిన తుర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 71,811.50 ఎకరాల విస్తీర్ణంలో 31లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మల పేరిట పంపిణీ చేశారు. ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.1.80 లక్షలు చొప్పున ఇవ్వడమే కాకుండా, ఉుచిుతంగా ఇసుక సరఫరా ద్వారా రూ.15 వేలు, సిుమెంట్, స్టీలు, మెటల్ ఫ్రేమ్స్, ఇతర నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే అందించడంతో మరో రూ.ు40 వేల మేర లబ్ధి కల్పిస్తున్నారు. పావలా వడ్డీకే రూ.35వేలు చొప్పున బ్యాంకు రుణం అందిస్తున్నారు. ఇలా మొత్తంగా ఒక్కో లబ్ధిదారుకు రూ.ు2.70 లక్షలు చొప్పున లబ్ధి చేకూరుస్తున్నారు. దీనికి అదనంగా మరో



రూ.లక్షకు పైగా ప్రతి ఇంటిపై మౌలిక వసతులకు ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతుండగా, ఇప్పటికే 8.6 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించింది. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కాగా, ఇప్పటి వరకు 12.77 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4,500.19 కోట్లు బ్యాంకు రుణాల ద్వారా అందించారు. బ్యాంకులు 9 నుంచి 11 శాతం వడ్డీుతో రుణాలు ఇస్తున్నాయి. అయినా అక్కచెల్లెుమ్మలపై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.46.90 కోట్లను గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఇలా సంవత్సరంలో రెండు పర్యాయాలు వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం అందించనుంది.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ షర్మిలారెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.ఎండీ. దీవాన్ మైదిన్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ లక్ష్మీషా, సెర్ప్ సీఈఓ ఏ ఎండి ఇంతియాజ్, మెప్మా ఎండీ వి విజయలక్ష్మి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ-జనసేన అన్‌స్టాపబుల్

● ఎదురొస్తే తొక్కుకుంటూ పోయే పార్టీ ● జగన్ ఒక రాజకీయ వ్యాపారి ● వైసీపీ పాలనలో వంద సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు ● గుడివాడలో వైసీపీ గంజాయి మొక్కలను ఏరేస్తాం ● అది భూ రక్షణ చట్టం కాదు..భూ భక్షణ చట్టం ● పేదల ప్రభుత్వం కాదిది..పేదల రక్తం తాగే ప్రభుత్వం ● పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదు ● సీఎం తన సొంత చెల్లితో పాటు సీబీఐపైనా కేసులు పెట్టించారు ● కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు





**గుడివాడ,కలంకౌంటర్ :** ఏపీ సీఎం జగన్ ఒక రాజకీయ వ్యాపారి, అధికారం అంటే ఆయనకు దోపిడీ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో వంద సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారని ధ్వజమెత్తారు. గుడివాడలో వైసీపీ గంజాయి మొక్కలను ఏరేస్తామన్న ఆయన బూతుల స్రామ్రాట్‌ను సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "గుడివాడ అంటే మహానుభావులు పుట్టినగడ్డ. ఆత్మగౌరవం నినాదంతో తెలుగువారి సత్తా చాటిన గడ్డ ఇది. ఎన్టీఆర్ అంటే తెలుగు పౌరుషం, ఆత్మగౌరవం, సంక్షేమం. గుడివాడ నుంచే ఎన్టీఆర్ తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఎదురొస్తే తొక్కుకుంటూ పోయే పార్టీ తెలుగుదేశం. తెదేపా-జనసేన గెలుపు అన్‌స్టాపబుల్. బ్రిటిష్ వాళ్లు వ్యాపారం పేరుతో అడుగుపెట్టి రాజ్యాధికారం చేపట్టారు. ఆ తర్వాత దేశంలోని సంపదంతా కొల్లగొట్టారు. అదే మాదిరిగా జగన్ సొంత వ్యాపార సంస్థ పెట్టి ఎక్కడికక్కడ సంపదంతా దోచేస్తున్నారు. ఇసుక, మద్యం, భూ కుంభకోణాలు, సెటిల్ మెంట్లు, ఎక్కడ చూసినా దోపిడీలే. ఇవన్నీ చాలవన్నట్టు కొత్తగా ఒక చట్టం తీసుకొస్తున్నారు. అది భూ రక్షణ చట్టం కాదు..భూ భక్షణ చట్టం. ఇది అమల్లోకి వస్తే రాబోయే రోజుల్లో ప్రజల ఆస్తులన్నీ కొట్టేస్తారు. ఇవాళ ఓట్ల దొంగలు పడ్డారు.. భవిష్యత్తులో భూముల దొంగలు పడతారు. తెదేపా అధికారంలోకి వచ్చాక భూ రక్షణ చట్టం రద్దు చేస్తాం. పేదల ప్రభుత్వం కాదిది..పేదల రక్తం తాగే ప్రభుత్వం. ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైంది? ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా ప్రకటించారా? జాబు రావాలంటే టీడీపీ జనసేన ప్రభుత్వం రావాలి. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇస్తున్నా. సీఎం తన సొంత చెల్లితో పాటు సీబీఐపైనా కేసులు పెట్టించారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓట్లు అడగబోనని చెప్పారు..చేశారా? అని ప్రశ్నించారు. జగన్ మీ బిడ్డ కాదని, రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. తప్పుడు, చీకటి జీవోలను వెబ్‌సైట్‌లో దాచి పెట్టారు. పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదని చంద్రబాబు అన్నారు.

## 22న అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతం

● ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి





**అమరావతి,కలంకౌంటర్ :** ఈ నెల 22వ తేదీన ఒక అద్భుతమైన ఘట్టం అయోధ్యలో ఆవిష్కృతం అవుతుందని, రామమందిరం ప్రారంభంతో భారతీయుల దశాబ్దాల కల నెరవేరబోతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. 22న బాలరామని విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించ బోతున్నారని అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో 21వ తేదీ వరకు మాత్రమే సెలవు ప్రకటించారని, 22న దేశం మొత్తం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారన్నారు. ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా ఆ రోజు సెలవు ప్రకటించలేదని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వల్ల 21 వరకు సెలవు ఇవ్వడాన్ని బీజేపీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని పురందేశ్వరి అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాల వారికి ప్రధాని మోడీ చేయూత ఇచ్చారన్నారు. 22న బాలరాముని ప్రతిష్ఠ కార్యక్రమం వీక్షించేందుకు దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. 21వరకు మాత్రమే జగన్ ప్రభుత్వం సెలవులు ఇవ్వడం వెనక ప్రభుత్వం దురుద్దేశం ఉందన్నారు. 22న కూడా సెలవు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఆరోజు సెలవు ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికే ప్రైవేటు విద్యా సంస్థలు సెలవులు ప్రకటించాయని, అయోధ్య ఘట్టం అందరూ తిలకించేలా ఏపీ ప్రభుత్వం కూడా 22న సెలవు ప్రకటించాలని పురందేశ్వరి సూచించారు.

## ప్రముఖ సినీ డైరెక్టర్ మారుతి తో ఆత్మీయ కలయిక






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం వచ్చిన ప్రముఖ సినీ దర్శకులు దాసరి మారుతి తో కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ఆత్మీయ కలయిక. అనంతరం కలం కౌంటర్ క్యాలెండర్ ప్రదర్శించి ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ డైరెక్టర్ మారుతి కలం కౌంటర్ దినపత్రిక నిర్వహణ తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మచిలీపట్నం కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి సురేష్, మాది రెడ్డి అంజిబాబు, జయవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల కొడుకు నిశ్చితార్థానికి సీఎం జగన్ దంపతులు

● హైదరాబాద్ గండిపేటలో షర్మిల కొడుకు నిశ్చితార్థం ● రాజారెడ్డి, ప్రియ నిశ్చితార్థానికి హాజరైన సీఎం జగన్



**గుంటూరు,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. తన సోదరి షర్మిల కుమారుడి వివాహ నిశ్చుితార్థ వేడుకకు సీఎం జగన్ దంపతులు హాజరయ్యారు. రాజారెడ్డి, ప్రియ నిశ్చుితార్థ మేడుకలో పాల్గొని నూుతన వధూవరులను ఆశీం-ర్వదించారు. అనంతరం హైదరాబాద్ నుంచి బయల్దేరనున్న సీఎం దంపతులు రాత్రికి తాడేపల్లి నివాసానికి చేరుకున్నారు.

**గండిపేటలో నిశ్చితార్థం :** గండిపేుటలోని గోల్కొండ రిుసార్ట్స్‌లో షర్మిల కుమారుడు రాజారెడ్డి నిశ్చితార్థం అట్లూరి ప్రియతో జరిగింది. షర్మిల కుమారుడు రాజారెడ్డి ఇటీవలే అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డాలస్ లో అప్లైడ్ ఎకనామిక్స్ & ప్రిడిక్టివ్ అనలటిక్స్‌లో ఏం ఎస్ పూర్తి చేసి యూనివర్సిటీ నుంచి పట్టా అందుకున్నారు. అమెరికాలోనే చదువుతున్న ప్రియ అట్లూరితో గత నాలుగేళ్లుగా పరిచయం ఉంది. . ఫిబ్రవరి 17, 2024న వీరిద్దరి వివాహం జరిపించనున్నట్టు షర్మిల తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా వెల్లడించారు.

# వాసవి క్లబ్ అడిషనల్ వైస్ గవర్నర్ గా భవిరిశెట్టి రామారావు



**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణమునందు వాసవి క్లబ్ సమావేశం ఏర్పాటు చేసి గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అడిషనల్ వైస్ గవర్నర్ గా భవిరిశెట్టి రామారావును నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కార్యదర్శి తవ నాగమల్లేశ్వరరావు చిలకలూరిపేట ఫ్యామిలీస్ క్లబ్ అధ్యక్షులు దామిశెట్టి నాగేంద్రరావు కారంపూడి క్లబ్ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు ప్రధాన కార్యదర్శి ఆతుకూరి భాస్కర్ ట్రెజరర్ వెచ్చ మహేష్ మాజీ సెక్రెటరీ కర్నాటి ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగినది

# ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు...



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని రావివారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పరుచూరి అంజయ్య, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు నడకుదిటి జనార్దన్ రావు,రావి నాగేశ్వరరావు, మండల పరిషత్ అధ్యక్షురాలు రావి దుర్గావాణి, జడ్పిటిసి సభ్యులు మెడ బలిమి మల్లికార్జునరావు,రావి రత్నగిరి, తెలుగు యువత నాయకులు కొల్లి మురళి కావూరి రామకృష్ణ, రైతు నాయకులు గవిని శివరామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించిన టిడిపి శ్రేణులు..



**తిరువూరు,కలంకౌంటర్ :** టిడిపి వ్యవస్థాపకులు,స్వర్గీయ ఎన్టీ ఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ టిడిపి అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేష్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించిన టిడిపి ఇంచార్జీ శావల దేవదత్ జోహార్ ఎన్టీఆర్,వర్ధిల్లాలి తెలుగుదేశంపార్టీ,వర్ధిల్లాలి జనసేన పార్టీ,తెలుగుదేశం, జనసేన పార్టీల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేసిన టిడిపి శ్రేణులు.. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా డాక్టర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరపనేని జయసింహా, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సింధు శ్రీను, బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కందిమళ్ళ శేషగిరిరావు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మారేపల్లి వంశీ, సంకురాత్రి జనార్ధన్, రాజవరపు శ్రీనివాసరావు, ఆకుల దుర్గాప్రసాద్, మీనుగు శీను, కౌన్సిలర్ అబ్దుల్ హుస్సేన్, కామాల రామారావు, మాజీ చైర్ పర్సన్ మరకాల కృష్ణ కుమారి పాల్గొన్నారు.

# చిత్రలేఖనం సృజనాత్మకతను పెంచుతుంది



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** చిత్రలేఖనం సృజనాత్మకతను పెంచుతుందని , సునిశిత పరిశీలన జ్ఞానాన్ని ఇస్తుందని ప్రముఖ చిత్రకారులు మంథ లక్ష్మణ మూర్తి అన్నారు . స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- చిత్రలేఖనం ఒత్తిడిని తగ్గిస్తుందని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,పేరు ప్రఖ్యాతులను, ఆత్మసంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. ప్రతి చిత్రకారుడు స్వంతంగా చిత్రాలను వేయాలని, అనుకరణ తగ్గించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ చిత్రకారులు పాత్రికేయులు సుంకర చలపతిరావు మాట్లాడుతూ - లక్ష్మణ మూర్తి అనేక దేశాలలోని ఆర్ట్ ఎగ్జిబిషన్స్ తిలకించారని , తన చిత్రాలను అంతర్జాతీయ పోటీలకు పంపారని , అవార్డులు గెలుచుకున్నారని అన్నారు. ప్రకృతి దృశ్యాలను చిత్రాలుగా వేయడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. ప్రస్తుతం ఆయన అమెరికాలోని టెక్సాస్ లో ఉంటున్నారని , ఆయన ఇండియా వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సమావేశంలో ప్రముఖ చిత్రకారులు జి. ఎస్.రాజు, సి.ఎస్.ఎన్. రాజు , మనోహర్ , శివ , సురేష్ , వెంకటరమణ , వంశీ , శంకర్ , సూర్యనారాయణ, ప్రముఖ పాత్రికేయులు రచయితలు రామారావు , కె. నరసింహం , కె . సత్తిరాజు, గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ , లక్ష్మణ మూర్తి కుటుంబ సభ్యులు సత్యవతి సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి సమన్వయ పరిచారు.

# రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం

● తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**గుంటూరు,కలంకౌంటర్ :** దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఆయనను స్మరించుకున్నారు. "ఒకే ఒక జీవితం.. రెండు తిరుగులేని చరిత్రలు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక ఎన్టీఆర్. తెలుగునాట నిరుపేదకు రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన వెలుగు ఆయన. పేదరికం లేని, కులమతాలకు అతీతమైన సమ సమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాలి. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతతో తెలుగునేల అల్లాడుతున్న ఈ వేళ.. రామరాజ్య స్థాపనకు మనందరం కదలాలి. అందుకే 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా.. కదలిరా' అని ఆనాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తిగా.. నేను 'రా... కదలిరా' అని పిలుపునిచ్చాను. తెలుగు ప్రజలారా! రండి.. ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పించుదాం" అని పిలుపునిచ్చారు.

**కారణ జన్ముడికి జోహార్లు :** తెలుగుజాతి ఖ్యాతి, మహానాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నా. కోట్లాది హృదయాల్లో కొలువైన కారణ జన్ముడికి జోహార్లు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# మోపిదేవి స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి..





**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించుకున్న హైకోర్టు జడ్జి ఆకుల శేష సాయి...ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు.ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకునగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జస్టిస్ ఆకుల శేష సాయి ని ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బుద్ధి సతీష్ శర్మ, బుద్దు ఫణి కుమార్ శర్మ, మణిదీప్, ఆలయ సూపర్నెంట్ బొప్పన సత్యనారాయణ, మోపిదేవి పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్య సృష్టికర్త స్వర్గీయ ఎన్టీఆర్

● తెలుగువారి ఆత్మగౌరవ కీర్తిపతాకాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు ●టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

**గుంటూరు,కలంకౌంటర్ :** తెలుగునాట సంక్షేమ రాజ్యానికి మొట్ట మొదట శ్రీకారం చుట్టిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ మరణించి 28 ఏళ్లు గడిచినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంది. ప్రజలే దేవుళ్లు... సమాజమే దేవాలయం అని నినదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కే కాదు.. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కిలో రెండు రూపాయలకే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. రైతులకు రూ.50కే హార్స్ పవర్ విద్యుత్ ఇవ్వడంతో పాటు వృద్ధాప్య పెన్షన్ ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో కొలువయ్యారు. రాజకీయాల్లో మహానాయకుడిగా, వెండితెరపై రారాజుగా వెలుగొంది తెలుగువారి ఆత్మగౌరవ కీర్తిపతాకాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. నేడు జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలు దోపిడీకి, వంచనకు గురవుతున్నాయి. రాక్షస పాలనకు చరమగీతం పాటి ఎన్టీఆర్ కలలుగన్న రామరాజ్యం స్థాపనకు ప్రతిఒక్కరం కంకణబద్ధులవుదాం. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి తగిన బుద్ధిచెబుదామని పిలుపునిచ్చారు.

# ఏపీ పీసీసీ చీఫ్‌గా షర్మిల నియామకం వైసీపీకే నష్టం : గంటా శ్రీనివాస రావు

**విశాఖపట్టణం,కలంకౌంటర్ :** ఏపీ సీఎం జగన్, ఆయన సోదరి, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై మాజీ మంత్రి, టీడీపీ గంటా శ్రీనివాస రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ పీసీసీ చీఫ్‌గా షర్మిలను నియమించడం వైసీపీకి నష్టమని గంటా శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇన్నాళ్లూ వైసీపీ వైపు మళ్లిందని, ఇప్పుడు తిరిగి కాంగ్రెస్ పార్టీ వైపు వస్తుందని గంటా శ్రీనివాస్ తెలిపారు. ఎంత శాతం వస్తుందో చెప్పలేమని, ఓటు బ్యాంక్ మాత్రం కాంగ్రెస్ పార్టీకి వస్తుందని ఆయన విశ్లేషించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని గంటా శ్రీనివాస్ జోస్యం చెప్పారు. ఓడిపోతామని సీఎం జగన్‌కు తెలుసునని చెప్పారు. అందుకోసమే దొంగ ఓట్లపై దృష్టిసారించారని వివరించారు. వైసీపీ 'వై నాట్ 175' అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుందని, తమ పార్టీ టీడీపీ మాత్రం 'వై నాట్ పులివెందుల' అంటుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లారని, కానీ ఏపీ సీఎం జగన్ మాత్రం పెట్టుబడులపై దృష్టిసారించడం లేదని గంటా శ్రీనివాస రావు విమర్శించారు.

# జగన్‌ను ఓడించే వరకు నిద్రపోం : మాజీ ఎంపీ హర్షకుమార్



**రాజమహేంద్రవరం,కలంకౌంటర్ :** దళితులంటే సీఎం జగన్‌కు ఏమాత్రం ఇష్టం లేదని మాజీ ఎంపీ హర్షకుమార్ అన్నారు. కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలని రాజమహేంద్రవరంలోని నివాసంలో దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఐదేళ్లుగా జైలులో పెట్టడం దుర్మార్గమని, ఇప్పటికైనా అతడి విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. జగన్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఓడించే వరకు నిద్రపోయేది లేదని తేల్చి చెప్పారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు సరికాదన్నారు.

# ఘనంగా నాటకోత్సవ వేడుకలు ప్రారంభం





**ఒంగోలు, కలంకౌంటర్ :** యన్.టి.ఆర్ కల్చరల్ అసోసియేషన్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక సి.వి.యన్ రీడింగ్ రూం ఆవరణలో రెండు రోజులు పాటు నిర్వహించ తలపెట్టిన నాటకోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ కంచర్ల రామయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు 27 వ వర్ధంతి సంస్మరణ సభను పురస్కరించుకుని ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పేరుతో నాటకోత్సవాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, యుగపురుషుడు , విశ్వ విఖ్యాత నవరసనటనా సార్వభౌముడు, "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు"అని అన్న నందమూరి తారక రామారావు మాటలను ఆయన గుర్తు చేసుకున్నారు .ఆయన పేదల పక్షాన నిలిచిన మహోన్నతవ్యక్తి అని , మహానటుడు అని కూడా కొనియాడారు. మరియు ఈసందర్భంగా ప్రముఖ రంగస్థల నటులు సిహెచ్ రజితమూర్తి దంపతుల్ని యన్ టి.ఆర్ అవార్డుతో సత్కరించారు .సంస్థ అధ్యక్షుడు సూదనగుంట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈరోజు "హెచ్చరిక" నాటికతోపాటు , రేపు కూడా నాటికల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. చందు డ్యాన్స్ అకాడమీ చిన్నారుల చేత నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. శ్రీమతి తులసి,అచ్యుత్ లో ఆధ్వర్యంలో మధుర గీతాలాపన జరిగింది .ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు , కామేపల్లి శ్రీనివాసరావు,యస్.కోటేశ్వరరావు, కఠారి నాగేశ్వరరావు కాట్రగడ్డ రఘు,పి.వెంకటేశ్వర్లు,నలమోత బాలగంగాధర రావు, పాతూరి పూర్ణచంద్రరావు మరియు ఇంకా మరికొంత మంది ప్రముఖులు పాల్గొన్నారు . ఈకార్యక్రమానికి కళామిత్రమండలి అధ్యక్షులు డాక్టర్ నూనెఅంకమ్మ రావు, కె.బాలకోటయ్యలు పర్యవేక్షణా సహకారం అందించగా చివరగా విలువలను విస్మరించి,డబ్బే ప్రపంచం అనుకుంటూ ఈజీ మనీ కోసం వెంపర్లాడుతూ తమ బిడ్డల నడివడికను పట్టించుకోకుండా స్వేచ్ఛనిచ్చి,గారాభం చేస్తున్న తల్లిదండ్రులకు... నిర్లక్ష్యానికి గురై గాడి తప్పిన ఒకొడుకు ఆవేదనతో చేసిన ఆక్రందనే "హెచ్చరిక" నాటికగా సూదనగుంట దర్శకత్వంలో చక్కగా ప్రదర్శించారు

# కందుకూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

● నియోజకవర్గ వ్యాప్తంగా సభలు, అన్నదానాలు ● రక్తదానం చేసిన ఇంటూరి నాగేశ్వరరావు







**కందుకూరు,కలంకౌంటర్ :** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందుకూరులో అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించగా,మిగిలినచోట అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. పామూరు బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల కష్టాలను స్వయంగా చూసి చలించిపోయి, వారికి మంచి చేయాలన్న ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే తాను అనుకున్నట్లుగా పేదల కోసం కిలో రూపాయి బియ్యం పథకం, జనతా వస్త్రాలు, పక్కాఇళ్లు, లాంటి ఎన్నో పథకాలు అమలు చేశారని అన్నారు. నారా చంద్రబాబునాయుడు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందని, ఇలాంటి దద్దమ్మ పాలనకు చరమగీతం పాడాలంటే ప్రజలంతా తెలుగుదేశం వెంట నడవాలని, మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ప్రజల ఆశలు ఫలిస్తాయని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకు రాలు కుసుమకుమారి, పార్టీ నాయకురాలు ఉన్నం నళినీ దేవి తదితరులు ప్రసంగించారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించారు. దాదాపు 200 మందికి పైగా తెలుగు యువత, మహిళలు రక్తదానం చేశారు. ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు నాయకులు స్వయంగా రక్తదానం చేసి యువతను ఉత్సాహపరిచారు. అనంతరం రక్తదాతలను నేతలు అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. చివరిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్రించిన కేలండర్ ను ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, వేముల గోపాలరావు, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, నాదెళ్ల వెంకటరమణయ్య, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, బత్తిన ఆదెమ్మ, చుండూరి శ్రీను, నియోజకవర్గ కమిటీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, షేక్ మున్నా, పట్టణ కమిటీ నాయకులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, పులి నాగరాజు, నియోజకవర్గ పార్టీ ఆరోగ్య విభాగం సీనియర్ నాయకులు పొన్నగంటి వెంకట్రావు, ఇంకా పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మికులకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలి

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి వినతి పత్రం అందించిన ఐఫ్ టీయూ నాయకులు



**విజయవాడ,కలంకౌంటర్ :** ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల నష్టపోనున్న ఆటో, మోటారు కార్మికులకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరుతూ ఐ ఎఫ్ టీ యూ నాయకులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి వినతి పత్రం అందించారు. ఏపీ లో టీ డీ పీ అధికారం చేపడితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చంద్రబాబు హామీ ఇచ్చారని, దీని వల్ల ఆటో, మోటారు రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోనున్నారన్నారు. వీరికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలనీ, ఆర్థికంగా ఆదుకోవాలనీ, ఆటో, మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఇఫ్టూ అనుబంధ ఆటో మోటార్ ఫెడరేషన్ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి వినతి పత్రం అందించారు. ఉండవల్లిలోని ఆయన గృహం లో కలిసిన ఇఫ్టూ నాయకులు మాట్లాడుతూ మహిళలకి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయడం మంచిదేనని, దీంతో పాటు మరిన్ని పథకాలు అమలు చేయాలని, ఇదే సందర్భంలో నష్టపోయే వర్గాలకి ప్రత్యామ్నాయం చూపించాల్సిన బాధ్యత కూడా ఉందని కోరారు. ఇఫ్టూ ప్రతినిధులతో లోకేష్ మాట్లాడుతూ ఆటో కార్మికుల అవేదన న్యాయమైనదే అని కర్ణాటక, తెలంగాణా అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఆటో మోటారు కార్మికులకు ఏ విధంగా ఆదుకోవాలో పరిశీలన చేస్తున్నామన్నారు. తప్పని సరిగా అందరి సూచనలు తీసుకుని ఆటో కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. లోకేష్ ని కలసిన ఇఫ్టూ బృందంలో ఇఫ్టూ రాష్ట్ర ఆటో, మోటారు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోలారి, యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ముని శంకర్, ప్రధాన కార్యదర్శి ఏ రవిచంద్ర, ఆటో యూనియన్ నాయకులు సిహెచ్ పెద్దిరాజు, డి శ్రీధర్ బాబు, పఠాన్ రఫీ, ఎ రవిచంద్ర తదితరులు ఉన్నారు.

# అయోధ్య రామయ్యకు సిరిసిల్ల బంగారు చీర

● చీరెలోనే రామాయణ ఇతివృత్తానికి సంబంధించిన చిత్రాలు పొందుపర్చిన హరిప్రసాద్

● 26న ప్రధానికి అందించనున్నట్లు హరిప్రసాద్ వెల్లడి





**సిరిసిల్ల (తెలంగాణ),కలంకౌంటర్ :** అయోధ్య శ్రీరామచంద్రుడి పాదాల చెంత సిరిసిల్ల నుండి బంగారు చీరను ఉంచనున్నారు. సిరిసిల్ల నేతన్న హరిప్రసాద్ తన చేతులతో స్వయంగా తయారు చేసిన బంగారు చీరెను ఈనెల 26న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అందించనున్నారు. ప్రధాని చేతుల మీదుగా రాముడి పాదాల చెంత చీరెను ఉంచనున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో ని హరిప్రసాద్ నివాసానికి వెళ్లారు. హరి ప్రసాద్ స్వయాన తయారు చేసిన బంగారు చీరెను పరిశీలించారు. శ్రీరాముడి చిత్రంతోపాటు రామాయణ ఇతివృత్తాన్ని తెలియజేసే చిత్రాలను సైతం ఆ చీరెలో పొందుపర్చడం విశేషం. 8 గ్రాముల బంగారం, 20 గ్రాముల వెండితో తయారు చేసిన చీర అందరినీ అబ్బురపరిచేలా ఉంది. అద్భుతంగా చీరెను తయారు చేసిన హరిప్రసాద్ ను ఈ సందర్భంగా బండి సంజయ్ అభినందించారు. శాలువాతో సత్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సిరిసిల్ల నేతన్న హరిప్రసాద్ స్వయాన తన చేతులతో తయారు చేసిన బంగారు చీరె చాలా బాగుందన్నారు. ఈనెల 26న ప్రధానికి చీరెను అందించనున్నారని, ప్రధాని చేతుల మీదుగా శ్రీరాముడి పాదాల చెంతను ఉంచేందుకు సిద్ధమవడం సంతోషంగా ఉందన్నారు. గతంలో అగ్గిపెట్టెలా చీరెను ఉంచిన చరిత్ర సిరిసిల్ల జిల్లాదన్నారు. ఇంతిటి గొప్ప నైపుణ్యాన్ని సొంతం చేసుకున్న చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చేనేత కార్మికులను ఆదుకునేందుకు తనవంతు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను కాపాడిన మెరైన్ పోలీసులు..

● సూర్యలంక సముద్రతీరం దగ్గరలో ఆత్మహత్యకు యత్నించిన మహిళ..

● త్వరితగతిన స్పందించి మహిళ ప్రాణాలను కాపాడిన సూర్యలంక అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులు.

**బాపట్ల,కలంకౌంటర్ :** మహిళ ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్...జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు, మెరైన్ పోలీసులు సంయుక్తంగా జిల్లాలోని సముద్ర తీరం వెంబడి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినారు. సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లకు ఎక్కువ సంఖ్యలో యాత్రికులు వస్తుంటారు కనుక దానికి అనుగుణంగా పోలీసు గస్తీ నిర్వహిస్తున్నారు. బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం నందు నివాసముండే 42 సంవత్సరాల వయస్సు గల మహిళ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, ఆ బాధలను భరించలేక చనిపోవాలనే ఉద్దేశంతో గురువారం ఉదయం సూర్యలంక సముద్రపు తీరం నందు ఆత్మ హత్యకు యత్నించినది. గస్తీ విధులలో ఉన్న సూర్యలంక అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి, అప్రమత్తంగా వ్యవహరించి ఆమె ప్రాణాలను కాపాడినారు. అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి బంధువులను పిలిపించి వారికి అప్పగించినారు. అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులు త్వరితగతిన స్పందించి అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఆత్మహత్యకు యత్నించిన మహిళను ప్రాణాలతో చూడగలుతున్నమని, పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు ప్రశంసనీయమని, యాత్రికుల రక్షణకు జిల్లా ఎస్పీ తీసుకున్న రక్షణ పరమైన చర్యలు అమోఘమని యాత్రికులు కొనియాడినారు. అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులకు, జిల్లా ఎస్పీ బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞత తెలిపారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించినారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మెట్ల పూజలో పాల్గొన్న దేవకి

**కనిగిరి, కలంకౌంటర్ :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మెట్ల పూజ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవకి మాట్లాడుతూ మకర సంక్రాంతి రోజున శ్రీ అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవడం, స్వామి వారి మెట్ల పూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు కారం శెట్టి సత్యనారాయణ, కే వెంకటేశ్వర్ రెడ్డి దేవకి దంపతులను ఘనంగా సన్మానించారు.





# శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేసిన బీజేపీ జిల్లా నాయకురాలు

● శ్రీరాముని అక్షింతల పంపిణీ చేసిన వాణి వెంకట్





**గుంటూరు,కలంకౌంటర్ :** వాణి వెంకట్ మాట్లాడుతూ 500 ఏళ్ల నాటి నుంచి మనం ఎదురు చూస్తున్న అయోధ్య రామ మందిర విగ్రహ ప్రతిష్ట జనవరి 22వ తారీఖున జరుగుతున్న శుభ తరుణాన అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు గుంటూరులోని వీధి వీధికి పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, అన్ని పండగలు చేసుకునే విధంగానజనవరి 22 కూడా ఒక పండుగలాగా చేసుకోవాలని బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వాణి వెంకట్ విజ్ఞప్తి చేశారు.

# రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ వినికిడి యంత్రాల వితరణ లో పాల్గొన్న టీడీపీ ముఖ్య నాయకులు



**కందుకూరు,కలంకౌంటర్ :**వేంకటాద్రి పాలెం గ్రామం లో రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ అద్వర్యం లో జరిగిన వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం జరిగినది . ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవ అధ్యక్షురాలు ఉన్నం నళిని దేవి మాట్లాడుతూ .. కందుకూరు మండలం నుంచి తమకు వచ్చిన దరఖాస్తు అన్నిటికి స్క్రీనింగ్ టెస్ట్ చేసిన తదుపరి ఈ రోజు 66 మందికి వినికిడి యంత్రాలు అందించడం జరిగింది అని చెప్పారు ..కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పాల్గొని వినికిడి యంత్రాలను అందజేశారు. అలాగే గుడ్లూరు, వోలేటివారిపాలెం మండలం నుంచి వచ్చిన దరఖాస్తులకు సాయంత్రం గుడ్లూరు ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్ నందు 17 మందికి వినికిడి యంత్రాల పంపిణి కార్యక్రమ జరిగినది .

# శ్రీ అంకమ్మ తల్లి అనివేటి మండప నిర్మాణానికి విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా 6 కోట్ల రూపాయలతో జీర్ణోద్ధరణ జరిగింది. ఆలయం ముందు నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండపానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. గురువారం ఒంగోలు వాస్తవ్యులు రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకర్ల శ్రీనివాసరావు ధర్మపత్ని అరుణకుమారి, కుమారులు అవినాష్, అభిలాష్ లు రూ 5116/-లు కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకిశ్రీ అంకమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అంతకుముందు కాకర్ల శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి చీర సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వాసవి సత్ర

# ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ డిజిపి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** కార్యాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను డిజిపి రవి గుప్తా తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 వ సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర డిజిపి కార్యాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రచురించింది. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐజిపి పర్సనల్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, సంఘం అధ్యక్షులు సి పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె. హరిణి, ఉపాధ్యక్షురాలు లూసీ లావణ్య, ఉపాధ్యక్షుడు ఇ .సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయులు ఎన్టీఆర్ - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**కందుకూరు,కలంకౌంటర్ :** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా కందుకూరు పామూరు రోడ్డు నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంగమాంబ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో, అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పొద్దున లేచినప్పటి నుంచి నా ఎస్సీలు, నా బీసీలు అంటూ దొంగ జపం చేస్తున్నారని విమర్శించారు. వాస్తవానికి ఆయా వర్గాలను ముఖ్యమంత్రి ఇబ్బందులు పెడుతున్నారని, తన వాళ్లకు దోచిపెట్టడంలో బిజీగా ఉన్నారని అన్నారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు నాయుడు మాత్రమే పేద వర్గాలకు అన్ని సమయాల్లో అండగా నిలిచారని శ్రీకాంత్ గుర్తు చేశారు. ఒక రూపాయి చేతిలో పెట్టి 100 రూపాయలు లాక్కునే విధంగా జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతోందని రాబోయే ఎన్నికలతో ఆయనను ఇంటికి సాగనంపాలని శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం ఇన్చార్జి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్న పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన తిరువూరు ఆర్డీవో మాధవి, తహసీల్దారు సురేష్ బాబు. తిరువూరు అర్బన్, రూరల్ పోలింగ్ స్టేషన్ లలో తాగు నీరు, విద్యుత్, ఇంటర్నెట్ సదుపాయాలు ఏర్పడింది చేయాలని సిబ్బందికి ఆదేశాలు.

–తిరువూరు,కలంకౌంటర్ :

# ఎస్.ఐ ఉద్యోగానికి ఎంపికైన శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజి విద్యార్థి ఏడుకొండలు కృషి స్ఫూర్తిదాయకం

● చైర్మన్, శ్రీ.సి.హెచ్.రామ కృష్ణారావు.



**కందుకూరు,కలంకౌంటర్ :** ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన ఏడుకొండలు కృషి స్ఫూర్తిదాయకం అని గాయత్రీ కళాశాల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు అన్నారు. గురువారం శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజి ప్రాంగణంలో పూర్వ విద్యార్థి నేలకూరి ఏడుకొండలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కాలేజి చైర్మన్ సి.హెచ్ రామ కృష్ణారావు మాట్లాడుచు తమ కళాశాల లో 2019-2022 దూరవిద్య(%ణఱర్ఖఅఎవ జుఎబఎఞ్ఞఅశీఅ%) ద్వారా డిగ్రీ చదివిన విద్యార్థి 2023 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన సబ్ ఇన్సక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగ పరీక్షలలో ఏడుకొండలు విజయం సాధించి ఎంపిక కావటం గర్వకారణమని,వారి కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఏడుకొండలు ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపి ,తమ కళాశాల యాజమాన్యం చదువుతోపాటు విద్యార్థులు భవిష్యత్ లో రాణించటానికి అవసరమైన కాంపిటిటివ్ కోచింగ్ ఇస్తూ అనేకమంది విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిని ఉన్నత ఉద్యోగాలకు ఎంపికయ్యే విదంగా ప్రోత్సహిస్తున్నామని,అలాగే గ్రామీణ మహిళలు ,యువత తమ కళాశాల లభ్యమవుతున్న దూర విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరినారు. శ్రీ.గాయత్రీ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ .సి.హెచ్.భరద్వాజ్ మాట్లాడుచు సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే ఎస్.ఐ ఉద్యోగం ఎన్నో బాధ్యతలను నిర్వర్తించే ఉన్నత పదవిని ,అలాంటి ఉద్యోగానికి ఎంపికకావటం ప్రజలకు సేవ చెసే గొప్ప అవకాశమని ఎడుకొండలను కొనియాడినారు. శ్రీ.గాయత్రీ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి.గీతా శ్రీనివాసరావు మాట్లాడుచు తమ కాలేజి దూర విద్య ద్వారా డిగ్రీ సాధించి ఎస్.ఐ ఉద్యోగానికి కావాల్సిన మానసిక,శారీరక బలాన్ని సమకూర్చుకొని ఎస్.ఐ ఉద్యోగానికి ఎంపిక కావటం సాదారణ విషయం కాదని శుభాకాంక్షలు తెలిపినారు. కందుకూరు స్పెషల్ బ్రాంచ్ ఏ.ఎస్.ఐ కాశిం గారు మాట్లాడుచు ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నిస్తున్న విద్యార్థులు యుక్త వయసులో ఎలాంటి నేర చరిత లేకుండా చూసుకోవాలని తెలిపినారు. ఎస్.ఐ ఉద్యోగానికి ఎంపికైన.నెలకూరి ఏడుకొండలు మాట్లాడుచు తన తండ్రి మరణించిన తరువాత చదువుకోవటానికి ఆర్థిక సహకారం లేక ఎన్నో సమస్యలు అధికమించి తన తల్లి కూలి పనులు చేసి చదివించినదని ఆవేదనతో మాట్లాడి తన విజయంలో సహకరించిన శ్రీ .గాయత్రీ కాలేజి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరినారు. అనంతరం ఏడుకొండలును దుశ్శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేసినారు.ఈ కార్యక్రమంలో శ్రీ.గాయత్రీ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ సి.హెచ్.ఉష చంద్రిక,దూరవిద్య ఇంచార్జి .అలెగ్జాండర్ ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలి !!

● రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ● ఉత్సాహంగా జరిగిన మారథాన్ ర్యాలీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం గొప్ప చారిత్రాత్మక ఘట్టమని, ఆ మహోన్నత కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం సామాజిక సమత సంకల్పం కార్యక్రమం లో భాగంగా, శుక్రవారం విజయవాడలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సందర్భంను పురస్కరించుకొని మచిలీపట్నం కోనేరు సెంటర్ నుండి డా. బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ ( పాత లక్ష్మి టాకీస్ సెంటర్ ) డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు. తొలుత రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సోషల్ వెల్ఫేర్ డిడి షేక్ షాహిద్ బాబు,మునిసిపల్ కమీషనర్ చంద్రయ్య, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎస్ ఆర్ ప్రసాద్ తదితర అధికారులు కోనేరు సెంటర్ నుండి " మారథాన్ ర్యాలీ ప్రారంభించారు. గరికపర్రు గ్రామానికి చెందిన రాజీవ్ డప్పుల బృందం పలు విన్యాసాలతో కనక తప్పెట్ల మోగిస్తుంటే ఆ సందడి నడుమ ఎంతో ఉత్సాహంగా ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, రాజ్యాంగ హక్కుల ద్వారా నిరంతరం మనల్ని కాపాడే ఓ మహాశక్తి అని, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరి జీవితాల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ వెలుగులు నింపారని అన్నారు. ప్రతి వాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహం అణగారిన వర్గాలకు నిరంతరం కొండంత ధైర్యాన్ని, అండని ప్రసాదించే ఓ మహా స్ఫూర్తి అని గుర్తు చేశారు.విజయవాడలో ఏర్పాటు చేసుకున్న డా. బి.ఆర్ అంబేద్కర్ మహా శిల్పం...మన రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికం అని అన్నారు సుమారు రూ.400 కోట్లతో విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మించిన 125 అడుగుల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని '-ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా ' రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు. బడుగు, బలహీన వర్గాలవారు అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు అయితే...పెడస్టల్ ఎత్తు 81 అడుగులుగా ఉందని , అంటే మొత్తం 206 అడుగుల ఎత్తులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఠీవిగా కనిపించనుందన్నారు 18. 81 ఎకరాల్లో స్మృతివనం ఏర్పాటైంది. ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, అంబేద్కర్ ఫోటో గ్యాలరీ, జీవిత విశేషాలు, శిల్పాలుంటాయి. ఓ కన్వెన్షన్ హాల్, ఫుడ్ కోర్టులు మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. మూడు వేల మంది కూర్చునే మల్టీపర్పస్ కన్వెన్షన్ హాల్ 2000 మంది కూర్చునే ఓపెన్ థియేటర్, పదివేల పుస్తకాలతో కూడిన లైబ్రరీ, అంబేద్కర్ చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా ఒక అద్భుతమైన గొప్ప కళాఖండాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌గా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ప్రాచుర్యంలో రానుందని వివరించారు. ఆ మహానుభావుడి ఆకాశమంతటి వ్యక్తిత్వం, ఈ దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, మహిళా చరిత్రల్ని మార్చేలా భావాలను వ్యక్తం చేశారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఆ మహనీయుడు దాదాపు 100 ఏళ్ల క్రితమే వ్యక్తం చేసిన విలువైన ఆదర్శ భావాలు కలకాలం మన దేశాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత, పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదు-పాయాలతో ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమం వలన విజయవాడ నగరం ప్రజాదరణ పొందిన గొప్ప పర్యాటక కేంద్రంగా త్వరలో మారబోతుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి , మచిలీపట్నం మాజీ మునిసిపల్ చైర్మెన్ షేక్ సలార్ దాదా, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి దళిత జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మెన్, రా ష్ట్ర క్రిస్టియానిటీ మైనార్టీ కార్పొరేషన్ సభ్యుడు జక్కుల ఆనందబాబు, దళిత నాయకులు బూరుగు రామారావు, ప్రత్తిపాటి ప్రేమ్ కుమార్, తప్పిడి రాజు, దార్ల చెన్నకేశవ, శీనయ్య, గడదేసి బాలజేసు, అరిసె శ్రీహరి , కర్రా సునీల్ కుమార్, మద్దాల కృష్ణకుమార్, కొసనం క్రాంతి కుమార్, పలువురు ఎస్.సీ. ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ళు పరిశీలించిన పేర్ని నాని





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని గోసంగం నందు కట్టిన G+3 టిడ్కో ఇళ్ళను పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని). ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ,డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి ,సీనియర్ నాయకులు శీలం బాబ్జి ,మున్సిపల్ కమిషనర్ జి చంద్రయ్య ,మునిసిపల్ ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు

# దేవకి దంపతులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బుర్రా దంపతులు

**కనిగిరి, కలంకౌంటర్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ను వారి గృహం నందు వాసవి సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు మర్యాదపూర్వకంగా కలసి బుర్రా దంపతులను ఘనంగా సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేవకి మాట్లాడుతూ ఈ సంక్రాంతి కొత్త శోభను తీసుకుని రావాలని రానున్న ఎన్నికల్లో మరలా బుర్రా మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యే కావడం తథ్యమని, ఆయన అత్యధిక మెజారిటీతో గెలుస్తారని దేవకి ఆకాంక్షించారు. అనంతరం దేవకి దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి బుర్రా దంపతులు ఘనంగా సన్మానించారు.



# సహాయ ఫౌండేషన్ కార్యక్రమాలు అభినందనీయం

● కృష్ణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బ్రహ్మచారి





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రభుత్వ గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ సహాయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని కృష్ణ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ బ్రహ్మచారి అన్నారు.గురువారం మచిలీపట్నం సహాయ ఫౌండేషన్ సేవా క్యాంటీన్ ప్రాంగణంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో న్యాయ నిర్ణేతలుకి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా చేయడం జీవితం లో బాద్యతగా ఏర్పాటు చేసుకోవాలని తల్లిదండ్రులు పిల్లలకు విద్యార్థి దశ నుండి అలవాటు చేయాలని అన్నారు. సహాయ పౌండేషన్ గత ఐదు సంవత్సరాలుగా 1300 పైగా సేవా కార్యక్రమాలు చేసి ఇప్పటికే రెండుసార్లు ఉత్తమ సేవా సంస్థగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందటం జరిగిందనిఅన్నారు. సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఏ స్వచ్ఛంద సంస్థ చేయని విధంగా సహాయ ఫౌండేషన్ సంక్రాంతి సందర్భంగా మూడు రోజుల చేసిన కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందిందని అన్నారు.తెలుగు వారికి గల సంస్కృతి సాంప్రదాయాన్ని నేటి తరానికి రాబోయే తరానికి అందించడంలో సహాయ ఫౌండేషన్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు.గురువారం జరిగిన కార్యక్రమంలో పాటలు పోటీలలో న్యాయ నిర్నేతలు గా వ్యవహరించిన కాళీపట్నం ఉమా,డాక్టర్ విజయలక్ష్మి ,ఏ శ్యామల, డాన్స్ పోటీలలో జడ్జెస్ గా వివరించిన నాగేంద్రబాబు,అశ్విని కుమార్,అఖిల, పూర్ణచంద్రరావు మాస్టర్ లను ముగ్గుల పోటీలలో న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించిన శ్రీకాకుళం రాణి ఘంటసాల కుమారి మెహందీ పోటీలలో జరీనా షాన్ మరియు స్వాతిని ఫాన్సీ డ్రెస్ కాంపిటేషన్లో సుకన్య మరియు జ్యోతి లనుసన్మానం చేసి మెమొంటోలు అందాచేశారు. సహాయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ కృష్ణ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ బ్రహ్మచారి 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి తాను కూడా సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఉస్మాన్ భాష లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ, మహిళా విభాగం కార్యదర్శి నూర్జహాన్,కోశాధికారి ఎం.లక్ష్మీకాంతం, తోట విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరికలు

● టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నేతల ఘన నివాళి







**అమరావతి,కలంకౌంటర్ :** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నేతలు టీడీపీలో చేరారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం రైల్వేకోడూరు వైసీపీ నేత ముక్కా రూపానందరెడ్డి, చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దెబాబురావు, శ్రీకాకుళంనకు చెందిన రెడ్డి చిరంజీవి, కదిరికి చెందిన పీ.వీ.పవన్ కుమార్ రెడ్డి, మడకశిరకు చెందిన యం.వీ రమేష్ రెడ్డి, తదితరులు టీడీపీ తీర్థం పుచుకున్నారు. వీరికి చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. దానికి ముందు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో నేతలతో కలిసి విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్ళారు. రక్త దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీలు కనకమేడల రవీంద్ర కుమార్, రామ్మోహన్ నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎంఏ.షరీఫ్, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, పంచుమర్తి అనురాధ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పార్టీ నేతలు గుండారపు లక్ష్మీదేవి కళావెంకట్రావు, బత్యాల చెంగల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఊర సురేంద్ర కి ఘన సన్మానం





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సేవకుడు ఊర సురేంద్ర జన్మదినోత్సవం సందర్భంగా కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ నివాసంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అవోపా అధ్యక్షుడు నంబూరి చలపతిరావు, పద్మనాభుని శేఖర్, వాసవి క్లబ్ ట్రెజరర్ జయవరపు ప్రసాద్, మామిడి కిషోర్, అకౌంటెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# 'పూర్ టు రిచ్' కాన్సెప్ట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు





**పామర్రు,కలంకౌంటర్ :** ఎన్టీఆర్ స్వగ్రామం కృష్ణా జిల్లా నిమ్మకూరులో టీడీపీ అధినేత చంద్రబాబు దంపతులు పర్యటించారు. గ్రామంలోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పేదరిక నిర్మూలనకు టీడీపీ మినీ మేనిఫెస్టోలో పెట్టిన 'పూర్ టు రిచ్' కాన్సెప్ట్‌ను ఆవిష్కరించి లక్ష్యాలను వివరించారు. ఈ పథకంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిమ్మకూరు, నారావారిపల్లె గ్రామాలను ఎంపిక చేసినట్టు చంద్రబాబు చెప్పారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం అందిస్తామన్నారు. సంపద సృష్టించి అది పేదలు అనుభవించేలా చేయడమే పేదరిక నిర్మూలన ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. "నిమ్మకూరు గ్రామంలో 1800 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కానీ, వ్యవసాయం చేసేది 80మంది మాత్రమే. చాలా మంది వలస వెళ్లారు. గ్రామం నుంచి పారిశ్రామికవేత్తలు వస్తున్నారు. వారంతా స్వగ్రామంలో కుటుంబాలను బాగు చేసే బాధ్యత తీసుకోవాలి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందించాలి. ఆదాయాన్ని రెట్టింపు చేసే మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలి. ఇది ఆరంభం మాత్రమే.



అందరి ఆలోచనలు తీసుకుని ముందుకు సాగుతామని తెలిపారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com